సైలెన్సర్ తీసే ఏన మోటారు సైకిల్ శబ్దం ఆ కాలేజీ గోడల మ ధ్య రీసౌండ్ ఇచ్చింది.

ఆ శబ్దం విన ంతోనే వరండాల్లో నుంచుని, పిట్టగోడ కానుకుని మాట్లాడు కుంటున్న మేథ్స్ గ్రూడెంట్సంతా ఒక్కసా రిగా అలర్ట్ అయి 'ప వండి పదండి' అంటూ క్లాసుల్లోకి వెళ్లిపోం గారు. క్షణంలో... పిన్ డ్రాప్ సైలెన్స్ అయి యింది అక్కడంతా.

సిగరెట్ ఆఖరి దమ్ము క ండా పీల్చి క్లాసుబయట సి రెట్ పీకని క్రిందపడేసి బూటు లితో...దానిమీద రాసి... కర్చీ ఫ్‌తో ముఖం తుడుచుకుంట లోనికొచ్చిన లెక్చరర్ ప్రతాప్‌ని చాలా ఎడ్మిరేషన్‌తో చూస్తూ లేచి నిలబడ్డారు స్టూడెంట్స ంతా.

చిరునవ్వుతో వాళ్లని ప రిస్తూ కూర్చోమన్నట్లుగా సైగ చేసాడు.

పిల్లలంతా కూర్చున్నారు.

చక్కని పొడవూ, తగ్గ వూ, వంకీలు తిరిగి నిర్లక్ష్యంగా వదిలేసిన జుట్టూ, ఒక క్క పేంటులోంచి బయటకొ చ్చిన-సరిగ్గా చేయని ఇన్‌ష ర్టూ, సాక్సుల్లేకుండా వేసుకున్న పాలిష్ చెయ్యక-బూడిద క్కినట్టున్న బూట్లు, ఎడంచేతిలో ఎప్పుడూ మర్చిపోని సిగరెట్ పెట్టె, అగ్గిపెట్టె.

అతన్ని లెక్చరర్ అంటే వ్వరూ నమ్మరు. అతను పక్క నుంచి వెళుతున్నాడంటే ఎవ్వరైనా ముక్కు మూసుకోవా ల్సిందే-అతన్నించి గుప్పున ట్టే సిగరెట్ వాసనకి.

అంత చెయిన్ స్మోక ప్రతాప్. వయసు ఇర్వై అయిదూ...ముప్పై మధ్యలో ఉంటుందేమో. అంత చిన్న వయసులోనే...అంతగా అ న దురలవాటు అత నికి వరమో..శాపమో...కా మే చెప్పాలి.

నిజానికి స్మోకింగ్‌ని క లేజీల్లో అనుమ తించరని తెల్సినా అది ప్రతా విష యంలో సాగదని అందరికీ లుసు.

ఆ కాలేజీలో సిగరెట్ క ల్చడా నికి ఏ ప్లేసూ నిషిద్ధం కాద అత నికి...అది క్లాస్ రూమైనా కావ చ్చు. కారిడార్ అయినా కా చ్చు. చివరకు ప్రిన్సిపాల్ ఛాంబర్ అయి నా ఎవ్వరూ అతనికి అభ్య తరం పెట్టరు.

అసలా కండిషన్ మీదే తనా కాలేజీకి వచ్చింది.

ఎంసెట్ యుగం మొదల య్యాకా ప్రైవేటు కాలేజీల మధ్య మొదలైన కాంపిటీషన్ ఒక రంగా లెక్చరర్ల పంట పండించి నే చెప్ప వచ్చు. అందులోనూ బాగా చెప్పే సైన్సు లెక్చరర్లకయితే యిక చెప్ప అక్కర్లేదు. సిరుల పంటే.

ప్రతాప్ ఆ కోవకే చెందు డు. ఎం.ఎస్.సిలో యూని వర్శిటీ గోల్డ్‌మెడల్ పొందిన అతనికి ఇంటర్ మేథ్స్ ఫింగర్‌టిప్స్ అంటే అతిశ యోక్తి కాదు. క్లాసులో ప్రాబ్లమ్ చెప్పాడంటే విన్న స్టూడెంటు ఎవడూ కూడా ఎగ్జామ్ వరకూ మళ్లీ ఆ ప్రాబ్లెమ్ వైపు చూడక్కర్లేదు. జన్మలో మర్చిపోలేడు కూడా.

సిటీ మొత్తం మీద ప్రతాప్ అంత బాగా చెప్పేవాళ్ళు వేళ్ల మీద లెక్కించటానిక్కూడా లేరనే చెప్పచ్చు.

అతని సిగరెట్ అలవాటుని ఒప్పుకున్నా, రోజుకి కేవలం నాలుగు క్లాసులే తీసుకుంటానని షరతులు పెట్టినా మేనేజ్ మెంట్ అంగీకరించడానికి అతనిలో ఉన్న ఈ స్కిల్లే కారణం...అదేకాక ప్రతాప్ ఆ కాలేజీకి ఉన్న గొప్ప అస్సె ట్టని, గత రెండు సంవత్సరాలుగా ఆ కాలేజీ కొచ్చిన

A
అడల్ట్స్ ఓన్లీ
కథ!


# ఆ మధురిమలో..

కన్నెగంటి (యలమాటి) అనసూయ

ర్యాంకుల పంట అతని వల్లేనని కమిటీకున్న గొప్ప నమ్మకం.

నిజం కూడా అంతే.

అందుకే కాలేజీ రూల్స్‌కి వ్యతిరేకమని తెల్సినా... ప్రైవేటు కాలేజీలు చాలా రూల్స్‌ని ఎవాయిడ్ చేసినట్టే... దీన్నీ ఎవాయిడ్ చేసింది.



పైగా కేవలం సిగరెట్ క ్బడం వల్ల...కోట్లాది రూపాయలు ఆ భాన్ని చేకూర్చిపెడుతున్న ఒక మంచి క ్రర్ని వదులుకునే స్థితిలో లేదు యాజమ న్యం.

చాలామంది స్మోకింగ్ మా స్తే... యింకా ఎంతమంచి ఫ్యూచర్ ం టుం దో...అతనికి చెప్పిచెప్పి చేతులు క ల్బుకు న్నవాళ్ళే తప్ప లాభం లేకపోయిం అత నిలో మార్పు రాలేదు.

అయినా తోటి లెక్చరర్లకి అ నంటే అసూయ, ఎప్పుడూ స్టాఫ్ రూము ్కడా రాకుండా ఆడింది ఆట, పాడింది టలా వుండే ప్రతాప్‌ని చూస్తే అంతర్గతం అంద రికీ అతనంటే ద్వేషం.

ఆ కాలేజీ ప్రిన్సిపాల్‌కి మా అత నంటే ప్రత్యేక అభిమానం. ప్రత ప్ ఈ కాలేజీ కొచ్చాక...గతంలో ఎన్న గారాని ర్యాంకులు వచ్చేయి. అదిగో...అ ంటిది ...అకస్మాత్తుగా ప్రతాప్ సిగరెట్లు ల్బడం మానేసాడు.

పెద్ద సెన్సేషనల్ వార్తయిపోయి ది ఈ విషయం. ఆ నోటా...ఆ నోటా కా జంతా పాకిపోయింది. ఎక్కడ విన్నా యి డిస్క షన్.

టీ.వీలు ప్రత్యేక వార్తలు ప్రసా ం చేసి నట్టు, పత్రికలు ఫ్రంటు పేజీలో బా ్స కట్టి ప్రచురించినంత ప్రాధాన్యత సం రించు కుండా విషయం. కాలేజీలో స్టా ్కంతా ఒక్కటే ఆశ్చర్యం. ఎలా సాధ్యమై ది అని ఒకటే సందేహం.

ఎవరికీ కూడా ధైర్యం సర ్వటం లేదు. అతన్ని అడగాలంటే ఏదో బలీయమైన కారణం ఉం నే కాని...అది సాధ్యం కాదు.

ఏమై ఉంటుందబ్బా...అనుకు ్రంతా.

అది ఒక్క ప్రతాప్ మనసుకే తెల్సు. అనుకోకుండా జ ిపోయింది ఆ సంఘటన.

ఆరోజు...

తుపాను ప్రభావం వల్ల ఒక్క ి కుండపోతగా వర్షం. సరిగ్గా స్కూల్స్, కాలేజీలు మొదలయ్యే టైముకి కాస్త తెరిపి ఇచ్చింది.

స్కూలు పిల్లల్ని తీసుకెళ్ళే ఆటోల్తో, స్కూటర్స్‌తో కోలాహలంగా ఉంది రోడ్డం తా.

సన్నని తుంపర పడుతుండటంతో రెయి న్‌కోటు వేసుకుని ప్రతాప్ కూడా బయల్దే రాడు కాలేజీకి తన మోటారు సైకిల్ మీద.

ఉన్నట్టుండి వర్షం పెద్దదయింది.

అలా కొంచెం దూరం వెళ్లాడో లేదో ఎవరో అమ్మాయి చేయి అడ్డంగా ఊపింది ఆగమన్నట్టు. లిఫ్ట్ అడుగుతుందేమో... పాపం వర్షం కదా అని బండిని ఆపాడు.

''ఇఫ్ యు డోంట్ మైండ్..క్లాసుకి టైం అయిపోతుంది. మీరెలాగూ అటే వెళ్తున్నారు కదా. కొంచెం ఆ రోడ్డు చివర ఆటో ఉంటే పంపిస్తారా?''

ఆ కాలనీ నుండి పదినిమిషాలు నడిస్తేనే గాని మెయిన్‌రోడ్డు రాదు. మెయిన్‌రోడ్డు వచ్చిందంటే ఆటోలు, షేరింగ్ ఆటోలు చాలా ఉంటాయి.

కోమల స్వరంతో మర్యాదగా అడుగు తున్న ఆమె పద్ధతి ప్రతాప్‌కెంతో నచ్చింది.

''ఓ.కే. నో ప్రాబ్లమ్...ఎక్కడికి వెళ్లాలని చెప్పాలి ఆటోవాడికి'' అనడిగాడు వర్షం నీటితో తడుస్తున్న సన్నజాజి మొగ్గలా కన్పి స్తున్న ఆమెనే చూస్తూ...

''పవన్ రెసిడెన్షియల్ కాలేజీకని చెప్పం డి'' అంది కృతజ్ఞత నిండిన గొంతుతో.

బండివేగం పెంచబోయినవాడల్లా ఆమె సమాధానానికి వెనక్కి తిరిగాడు బండిని స్లో చేస్తూ. ''ఐ సీ...నేను కూడా అదే కాలేజీకి వెళుతున్నాను. మీకు అభ్యంతరం లేకపోతే నాకూడా రండి. దింపేస్తాను'' అన్నాడు.

టైము చూసుకుంది...యింకా అయిదు నిమిషాల టైముంది క్లాసుకి. ఈ వర్షం తగ్గేట్టులేదు. ఆటో వచ్చి తను వెళ్లేసరికి దగ్గర దగ్గర యిరవై నిమిషాలు పట్టచ్చు. ఇతని కూడా వెళితే టైంకి వెళ్లచ్చు. కానీ.. అమ్మో...కుర్రాళ్ళెవరైనా చూస్తే...యింకేమైనా ఉందా...

అలా అని మానేద్దామా అంటే..అసలే తనా కాలే జీకి కొత్త. చేరి వారం కూడా కాలేదు. ప్రిన్సిపాల్ ఏమంటారో...సరే...ఏదైతే అదే అయిందిలే అని గొడుగు మడిచి...అతని వెనక ఎక్కి కూర్చున్నదల్లా అతను బండి స్టార్ట్ చేసేలోపే గబుక్కున దిగేసింది.

''ఏమయిందండి?'' అన్నాడు నిరాశగా.

అమాయకంగా అడుగుతున్న అతన్ని చూసి నవ్వుతూ...''నాకు సిగరెట్ వాసన పడదండి. మీరేమీ అనుకోవద్దు. వెళ్ళండి...మీకు లేటవుతుంది'' అంటూ గబగబా ముందుకి వెళ్లిపోయింది ఆటో పంపటం మర్చిపోవద్దని గుర్తుచేస్తూ...

## రెజిలింగ్ బేబీ



ఈ ఫొటోలో కనిపి స్తున్న హాట్ బేబి పేరు త్రిష్ స్ట్రాటస్. ఎత్తు 5'4''. రెజితిం గ్‌లో మంచి ప్రతిభ కనపరిచే త్రిష్ తన ఫిజి క్‌ను సొమ్ము చేసుకోవాలనే ఉద్దేశంతో మోడ లింగ్‌లోకి కూడా ప్రవేశించి ఇంతవరకు అనేక ఉత్పత్తు లకు మోడలింగ్ చేసింది. అంతే కాదు, అనేక మెన్స్ మ్యాగ జైన్స్ కవర్‌పేజీ లకు మోడలింగ్ చేసి వాళ్ల హార్ట్ దోచుకుంది. మోడలింగ్‌లో ఇ తటి సంచలనాలు సృష్టిస్తున్న ఈ బేబీ య్యాక్టింగ్ లోకి ఎంటరయి ఇంకెంతమంది హార్ట్‌బీట్‌ను రెట్టింపు చేస్తుందో చూడాలి.

-ఆదెళ్ల

## టైటానిక్ సన్

టైటానిక్ హీరో లియొనా ర్డో, హీరోయిన్ కేటే విన్‌స్లెట్‌లకు ఒకవేళ కొడ కు పుడితే ఎలా వుంటాడు? తల్లిలానా? తండ్ర లానా? లేక ఇద్దరి పోలికలు కలబోసుకునా? హా ీవుడ్ కంప్యూటర్ ఎక్స్‌పర్ట్స్ నిర్విరామంగా కృషి సి మొత్తానికి స్క్రీన్ మీద ఇమేజ్ సృష్టించగలిగారు. టైటానిక్ సన్ ఈ ఫొటోలోలాగా వుంటాడన్నది ారి ఊహ.



ఒక్కనిమిషం స్థాణువైపోయ ాడు. ఛ..ఛ అనుకున్నాడు. క్షణంలో చేజారిన అవకాశం గురించి కాదు అతన ా అనుకున్నది. ఎంతగా ( ) చేసుకున్నా పోని సిగరెట్ వాసన గురించి.

ఒక అమ్మాయి... తనని అ ా కామెంట్ చేయటమా... ఛ... అవమానంగా అన్పించింది ప్రతాప్‌కి.

తర్వాత వారం వరకూ కు ా ఆ విషయం గుర్తుకొస్తు నే ఉంది. సిగరెట్ కాల్చినపుడల్లా... తన వెనక కు ప్పున్న అమ్మాయి గబుక్కు నవ్వుతూ దిగిపో యినట్టే అన్పిస్తుంది.

అనుకోకుండా అతని కాళ్ళ స్టాఫ్‌రూం వైపు దారితీసా యి. కన్పించలేదు. ఎవరికీ అనుమానం రాకుండ అన్ని క్లాసుల ముందు ంచీ ఒక రౌండ్ కొట్టాడు.

అయినా ఆమె జాడ లేదు.

ఎవరినైనా అడగాలంటే మొ ్మాటం. సరే ఎందుక యినా మంచిది కాస్త నోరు వా చేసుకుంటే బెటరు కదా...

ఒకవేళ ఎక్కడైనా ఆ అ మ్మాయి ఎదురైతే ప్రాబ్లమ్ ఉండదు కదా... అని ల్లీ స్టాఫ్‌రూంకి వెళ్ళబోయిన ప్రతాప్ కెమిస్ట్రీ ల్యాబ్‌లోంచి విన్పిం చిన స్వరాన్ని ఎక్కడో విన్నట్టు అన్పించి అటు చూసాడు.

ఆ అమ్మాయే... ఏదో ప్రాక్టి ల్స్ చేయిస్తూంది పిల్లల్తో. అంటే కెమిస్ట్రీ లెక్చర అన్నమాట. మన సులో అనుకున్నాడు. ఎప్పుడ లేంది అతని గుండె వేగం హెచ్చింది. వెంటనే సిగరెట్ తీయబోయి ఆగాడు... ఏం చెయ్యాలో తో క లాబ్ ముందు తారట్లా డు తున్న ప్రతాప్.

''చాలా థ్యాంక్సండి'' అన్న మాటలు విని ఉలిక్కిపడి యిటు తిరిగాడు. గుమ్మంలో ఆమె... ఏం మాట్లా లో తెలీక అయోమయంగా చూస్తూన్న ప్రతా ప్‌ని ఉద్దేశించి మళ్ళీ అంది ఆ అ మ్మాయే.

''మీరు ఆటో పంపించారు. నేను ఇరవై నిమిషాలు ఆలస్యంగా వెళతానేమో అనుకున్నాను ఆరోజు క్లాస కి. కాని... మీరు ఆటో త్వరగా పంప టంతో... అయిదు నిమిషాలే ఆ స్యం అయింది.

మీరు కన్పిస్తారేమో ... స్వయ ంగా కల్సి థ్యాంక్స్ చెప్దామ నుకున్నాను. ప్రాక్టి కల్స్ ఉండడటంతో కుదరలేదు .సారీ.

అన్నట్టు నాపేరు వాణి. ఎం.ఎస్.సి కెమిస్ట్రీ ఫ్రం ఆంధ్ర యూనివ ర్శిటీ... యింకా పదిరోజులు క ాడా కాలేదు యిక్కడ చే ...యిదే మొదటి ఎక్స్‌పీరియన్స్.''

ఏం మాట్లాడాడ ..తనకే తెలీదు... కాసేపు మాట్లాడి రు ంకొచ్చిన ప్రతాప్‌కి ఎందుకో... ఏ పని చె య్యబుద్ధి కాలేదు.''

అనుకోకుండా సిగరెట్లు కూడా తక్కువ కాల్చాడా రోజు.

మర్నాడు ప్రిన్సిపాల్ ఛాంబర్‌కి వెళ్తున్న ప్రతాప్‌కి ఛాంబర్ నుం వస్తూ ఎదురైంది వాణి.

ఒక పక్క చిరునవ్వుతో విష్ చేస్తూనే మరో పక్క ఎడంచేతి రెండు వేళ్ళతో ప్రాణాయామం చేస్తున్నట్టు సున్ని తంగా ముక్కుకి రెండు వేళ్ళు అడ్డంగా పెట్టుకుని వెళ్ళిపోతున్న వాణిని చూస్తే మొదటిసారిగా సిగ్గేసింది ప్రతాప్‌కి. నిజంగా తననించి అంత దుర్గంధం వస్తుందా... ఈ అమ్మాయి వల్ల తనకి తెల్సింది.. తెలీకుండా యింకెంతమంది భరిస్తున్నారో...

''కెమిస్ట్రీ లెక్చరర్... పేరు వాణి... ఈమధ్యే చేరారు'' ప్రిన్సిపాల్ మాటలతో ఆమెనే చూస్తున్న ప్రతాప్ యిటు తిరిగాడు తన ఉలికిపాటు అతనికి తెలీ కుండా.

''ఓ.కే సర్... నెలరోజుల క్రితం మీరడిగినదానికి... నా ఎక్స్‌పెక్టెన్స్ లెటర్'' అంటూ ప్రిన్సిపాల్ ముందుకి లెటరు నెట్టాడు.

''థాంక్ యూ... థాంక్ యూ వెరీమచ్ ప్రతాప్'' అన్నాడు ప్రిన్సిపాల్ తన రెండుచేతుల్లో ప్రతాప్ చేతుల్ని పట్టుకుని ఉద్వేగంగా ఊపేస్తూ.

''ప్రతాప్ నేనీ రోజే కమిటీతో మాట్లాడి మీరు తీసుకోబో తున్న ఎగస్ట్రా... నాలుగు క్లాసులకి రెమ్యూనరేషన్ ఫిక్స్ చేయిస్తాను'' అంటూ.

''నాకు తెల్సు ప్రతాప్. మీలో పట్టుదల ఉంది... మీరు అనుకున్నది చేయగలరు.''

ప్రిన్సిపాల్ మాటలతో అంతరాంతరాలలో ఎక్కడో మొలకెత్తిన 'తనవల్ల అవుతుందా సిగ రెట్లు మానటం' అనే అనుమానానికి సమాధానం దొరికిందా... ఏమో...

కృతజ్ఞతలతో చేతులు పట్టుకుని ఊపేస్తున్న ప్రిన్సిపాల్‌కి తనే మనసులో థ్యాంక్స్ చెప్పుకుని బయటికొచ్చాడు చేతిలో ఉన్న సిగరెట్ పెట్టెని అక్కడే ఉన్న డస్ట్‌బిన్‌లో పడేస్తూ... నిజమే... నేను అనుకు న్నది చేయగలను'' ఛాంబర్ నుంచొస్తూ ప్రతాప్ తనలో తనే అనుకున్నాడు.

నిన్నెంతో ప్రేమించే నా
నీకోసం నేనే స్వయంగా కాచి
తెచ్చిన ఈ బాదంపాలు... మధురంగా
లేవూ... యిందులో ఉన్న తృప్తి... ఆ
హోటల్ వాడిచ్చిన పాలల్లో ఎలాఉంటుంది?
అలాగే మన యిల్లు మనం యిష్టపడి
ఎన్నుకున్న మంచాలూ, పరుపులు...
పైగా... మన కోసం... మనమే కొను
క్కున్న... ఈ పూలు... అబ్బా తలచు
కుంటేనే మధురంగా ఉంది
ప్రతాప్.

అదిగో... అలా జరిగిపోయిందా సంఘటన.

ప్రతాప్ సిగరెట్లు మానేయటం మెయిన్ వార్తయితే అతని అప్పియరెన్స్‌లో వచ్చిన మార్పు మరో వార్త అయిపోయింది. నీట్‌గా ఇస్త్రీ చేసి చక్కగా టక్ చేసిన పాంటూ, షర్టూ. నల్లగా నిగనిగలాడుతున్న పాలిష్ చేసిన షూస్. నీట్‌గా దువ్విన జుట్టు... అతను కదిలితే చాలు తెరలు తెరలుగా అతన్నించి వస్తున్న పాయిజన్ స్ప్రే సువాసన... అంతేకాదు... సర్వీసింగ్‌కి యిచ్చాడేమో... నీట్‌గా నిగనిగ లాడుతున్న మోటారుసైకిల్.


ప్రతాప్ కాలేజీకి ఎప్పుడొస్తున్నాడో, ఎప్పుడెళుతున్నాడో కూడా ఎవరికీ తెలీటం లేదు, బండికి సైలెన్సర్ బిగించడంతో... అదో ఛేదించలేని రహస్యంలా మిగిలిపోయింది అందరికీ. ఇంత తక్కువకాలంలో అంత మార్పు ఎలా సాధ్యం సుమా అనుకుంటూ.. ఉండబట్టలేక ప్రిన్సిపాల్ అడిగేసాడో రోజు. ''ఏంటి ప్రతాప్... ఏమిటి విశేషం ... పెళ్ళేమైనా కుదిరిందేమిటి... అనుకుంటున్నా రంతా.''

''మీ పాత్ర లేకుండా... నాకు పెళ్ళేంటి సార్'' అన్నాడు నవ్వుతూనే... అతన్ని పరిశీలిస్తూ.

''నా పాత్రా...'' సందేహంగా చూశాడు ప్రిన్సిపాల్.

''అవునండి... మీ పాత్రే...'' అంటూ ప్రతాప్ చేసిన ప్రపోజల్‌కి... ఎగిరి గంతేసాడు ప్రిన్సిపాల్.

''ఒక్క విషయం సార్. ఇది చాలా



గోప్యంగా జరగాలి. ఆమె రేనంటే ఎలాంటి సమస్యా లేదు. ఒప్పుకోకపోతే నేనీ కాలేజీలో ఉండలేని పర తులు సృష్టించకండి.''

''సరేనయ్యా...ఎవ్వరిక మా చెప్పను. సరేనా'' అన్నా డు ఆనందంతో.

తర్వాత ఆమెని ఒప్పించ నికి ఎక్కువ సమయం పట్ట లేదు అతనికి. ఇద్దరు పెద్దల్నీ ఒప్పించటంలోనూ, గ్గరుండి పెళ్ళి జరిపించడం లోనూ ప్రిన్సిపాల్ కీల కపాత్ర వహించాడు.

''ఎంత కాలేజీలో లెక్చర ్ర అయితే మాత్రం..యిలా మూడురాత్రులు అవ కుండానే బయల్దేరడం బాగ లేదురా...బాబూ'' అన్న ల్లిమాటలకి విసుక్కు న్నాడు ప్రతాప్.

''అమ్మా! అసలే ఫైనల్ పరీక్షలు దగ్గరకొస్తున్నాయ్. మామీద ఎన్నో ఆశ లతో వేలకొద్దీ డబ్బులు కట్టి పిల్లల్ని చేర్పుతున్నారు పేరెం ట్సు. పిల్లల భవిష్యత్తు సంగతి ఆలోచించాలి కదమ్మ మేము. అన్నేసి వేలు జీతా లు తీసుకుంటూ...నీ మురిపెం కోసం మూడు ( త్రులు...మేమిక్కడ కూర్చుంటే...వాళ్ల చదువేం గాను. ఈ నాల్గురోజుల్లో ళ్ళతో ఎంత రివిజను చేయించవచ్చో తెలుసా... కాబట్టి..ఆ మురిపెం ఏదో ..మా అంతట మేమే...తి లు పడతాంలే...'' అన్నాడు కొత్తపెళ్ళికూతుర్ల గే...పొందిగ్గా కూర్చున్న వాణిని చూసి కన్నుగీ టుతూ...

కోడల్ని దగ్గరకి తీసుకు టూ...పార్వతమ్మ-

''ఎన్నాళ్ళుగానో...మా ం కాలేని పని నీవు చేయగ ల్గావమ్మా. వాడు సిగ రెట్లు మానేసి ఎన్నాళ్లయింద గాని...నల్లబడ్డ పెదాలు చూ పావా అప్పుడే...ఎలా రంగుతేలాయో...సుబ్బరం తయారయ్యాడమ్మా. పిల్లాడు. మళ్లీ ఆటిజో లికి పోనివ్వక కాస్త బాంకుల దాయండి. వచ్చే ఏడు..యి ల్లు ఏదైనా వస్తే కొను క్కుందురుగాని'' అన్న పార తమ్మ మాటలకి...వాణి కళ్ళల్లో నీళ్ళు తిరగ్గా అత్త గారి పాదాలకి దండం పెట్టి గారెక్కింది అలాగేనంటూ..

అప్పటికే చూసి పెట్టుక న్న ఇంట్లోకి కావల్సినవన్నీ ఏర్పాటుచేసుకున్నాం అనుకున్నాకా-

ఆరోజు రాత్రి.

కొత్త గ్యాస్ స్టవ్ మీద యంగా కాసిన పాలల్లో బాదంపొడి కలిపి కొత్త కప్పులో పోసి ప్రతాప్ కంది త్తా-

''ఏమో అనుకున్నాగాని ..అబ్బాయిగారికి కాస్త ఎల్ వర్ ఎక్కువే'' అంది వాణి.

''ఎందుకూ'' అన్నాడు వ్వుతూనే కప్పందుకుంటూ.

''ఎందుకంటే...నాకోస మీకిష్టమైనవన్నీ మానేస్తున్నారు కదా..అందు కని...''

''ఏమ్మానేశాను...సిగరె ట్లు...ఒక్కటేగా...''

''హోటల్‌లో రూము క ూడా నాకిష్టం లేదనేగా మా శారు''

''ఓహ్...అదా...అవును ...నాకో డౌటు...హోటల్ కో రూము ఎందుకు వద్దన్నావ్...చక్కగా ఈసరికి వారం రోజుల సీనియర్స్ అయిపోయేవాళ్ళం కదా'' అన్నాడు వాణిని దగ్గరికి తీసుకుంటూ.

''ఛ...నాకిష్టం లేదు ప్రతాప్. ఇప్పటికి ఎన్నివేలు లక్షలమంది ఉపయోగించు కుని ఉంటారంటావ్ ఆ రూముల్నీ, ఆ మంచాల్నీ...పైగా ఎంతకాలమున్నా గాని...అదేం మనకి శాశ్వతం కాదుగదా... రేపో...ఎల్లుండో...ఖాళీ చెయ్యాలి అనే భావం...అంత ఆనందంలో కూడా...ఏదో వెలితినే కల్గిస్తుంది.''

''ఇప్పుడు...చూడు...నిన్నెంతో ప్రేమించే నా నీకోసం నేనే స్వయంగా కాచి తెచ్చిన ఈ బాదంపాలు...మధురంగా లేవూ...యిందులో ఉన్న తృప్తి... హోటల్ వాడిచ్చిన పాలల్లో ఎలా ఉంటుంది? అలాగే మన యిల్లు మనం ... పడి ఎన్నుకున్న మంచాలూ, పరుపులు...పైగా...మన కోసం...మనమే కొ... కున్న...ఈ పూలు...అబ్బా తలచుకుంటేనే మధురంగా ఉంది ప్రతాప్.

''గమనించావో లేదో...అద్దె యిల్లయినా... యిక్కడ మనది అన్న భావం...ఉంది చూడు అది...ఎన్ని జన్మలెత్తితే, ఎన్ని ఫైవ్‌స్టార్ హోటల్స్‌లో పొందగలం...''

''శృంగారం అనేది...ఎక్కడో ఒకచోట...ఏదోవిధంగా అయిపోతే చాలు... కోకూడదు ప్రతాప్. అప్పుడు భావాలని భాషగా చెప్పగల మనిషికి జంతువు... తేడా ఏముంటుంది చెప్పు...''

ఎదుటి వ్యక్తి పట్ల ప్రేమ గుండె లోతుల్లోంచి పొంగుకొస్తుంటే...శరీరంలో... అణువణువూ పులకరింపుకు గురై...'' తర్వాత వాణిని మాటాడనీయలేదు ప్రతాప్.

శృంగారం పట్ల వాణి మనసులోని భావాలకి కొత్త భాష్యం చెప్తూ మధ్య... సడన్‌గా ఆగి-

''ఏమంటూంది...నీ హృదయం'' అన్నాడు కొంటెగా నవ్వుతూ.

''నీ మేథ్స్ భాషలో చెప్పనా...'' అంది అంతే కొంటెగా టీజ్ చేస్తున్నట్లు చూస్తూ.

సరే చెప్పు అనడానికూ్కడా టైంలేనంత బిజీగా ఉన్న ప్రతాప్ తలని రెండు చేతుల్తో బంధించి పైకి లేపి...అతని కళ్ళలోకి సూటిగా చూస్తూ...

''చెప్పనా...నా హృదయం ఏమంటుందో..ఎంతయినా కూడికలు, తీసి... తలు చేయటంలో నిపుణుడివి కదా...ఎంతో క్రిటికల్ సమ్‌ని చాలా తేలిక... చేసినంత హాయిగా ఉందట...''

అన్న వాణి మాటల్లోని ద్వంద్వార్థానికి అతని శరీరం పులకింతలకు ... కాగా..

''కూడికలు, తీసివేతలు నాపని... ఓకే. కెమిస్ట్రీ లెక్చరరవి కదా...కెమి... రియాక్షన్స్ ఏంటో నువు చెప్పు'' అంటూ అల్లుకుపోతున్న ప్రతాప్‌ని-

''అమ్మదొంగా...తిరిగి నాకే కొట్టావా...ఎంతయినా మేధావివి కదా...'' అంటూ అతనిలో ఒదిగిపోయింది కరిగిపోతూ.

★

